# 2020 జనవరి 8 సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బందలను
# విజయవంతంచేసేందుకు ఏ.ఐ.కె.ఎం.కె.ఎస్, ఏ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ) చేసిన కృషి

*__2020__ జనవరి 8 నాడు దేశవ్యాపితంగా కార్మిక, రైతు-కూలీ సంఘాలు ఇచ్చిన 'సార్వత్రిక సమ్మె', "గ్రామీణ భారత్ బంద్" పిలుపులు గొప్పగా విజయవంతమయ్యాయి. కేంద్రప్రభుత్వం 44 కార్మిక, పారిశ్రామిక సంబంధాల చట్టాలను క్రోడీకరించే పేరున 4 కోడ్‌లుగా రూపొందిస్తూ నూటికి 90 మంది కార్మికులకు ఏ చట్టం అమలు కాకుండా చేస్తున్న తీరుకి, పనిగంటల పెంపుకీ నిరసనగా ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ పేరిట బడా పెట్టుబడిదారులకు కారుచౌకగా సంస్థలను అప్పగిస్తున్న తీరుకి నిరసనగానూ, సార్వత్రిక కనీస వేతనం రూ.21వేలు ఉండాలనే తదితర డిమాండ్లతో ఈ సార్వత్రిక సమ్మెకు పిలుపిచ్చారు. అదేవిధంగా దేశ వ్యాపితంగా వున్న సుమారు 210 రైతు, రైతుకూలీ సంఘాలు జనవరి 8వ తేదిన "గ్రామీణ భారత్ బంద్" కు పిలుపిచ్చాయి.గ్రామీణ రైతాంగాన్ని రుణభారంనుంచి విముక్తిచేసే చట్టం చేయాలని," పారితోషికాన్ని కలిపిన కనీస మద్దతు ధరకు హామీ" కల్పించే చట్టాన్ని పార్లమెంటు చేయాలనీ, "ప్రాంతీయ ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం"తో సహా అన్ని విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలనుండి భారత వ్యవసాయ రంగాన్ని మినహాయించాలని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వ్యవసాయ ఉత్పత్తి, ప్రాసెస్ కార్యకలాపాలలో ప్రవేశించనివ్వరాదని, అటవీ పునరుజ్జీవం పేరుతో ఆదివాసుల అటవీ హక్కుల చట్టాలను నీరుగార్చే చర్యలను చేపట్టరాదనే, తదితర 21 డిమాండ్లతో "గ్రామీణ భారత్ బంద్" పిలుపు అమలు జరిగింది.*

*ఈ సార్వత్రిక సమ్మెకు,గ్రామీణ భారత్ బంద్ కు ఇచ్చిన పిలుపు అనేక రాష్ట్రాలలో విజయవంతం అయింది. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏ.ఐ.కె.ఎం.కె.ఎస్ అనుబంధంగా వున్న రైతుకూలీ సంఘం (ఆం.ప్ర), తెలంగాణా రైతుకూలీ సంఘాలు; అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (న్యూ)కి చెందిన రెండు రాష్ట్రాల విభాగాలు ఈ పిలుపుపై స్పందించాయి. సుమారు లక్ష కరపత్రాలు ప్రచురించాయి. ఫ్యాక్టరీ గేటు మీటింగులూ,వీధి మీటింగులు,దళప్రచారాలు సాగించాయి.ఇతర కార్మిక,రైతు కూలీ సంఘాల పిలుపుతో సమన్వయం చేసుకొంటూ జనవరి 8వ తేదీ నాటి సమ్మె, బంద్ కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొన్నాయి. వివిధ ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాలు అందిన మేరకు ఈవిధంగా వున్నాయి.*

***- సంపాదకుడు***

**శ్రీకాకుళం:** 8 వ తేదిన చౌదరిసత్యనారాయణ నగర్ కాలనీనుండి ఏఐకెఎంకెఎస్ నేతృత్వంలో 300 మంది ప్రదర్శనగా బంద్ విజయవంతం చేయడానికి సాగారు. నగరంలోని వివిధ కూడళ్ళ వద్ద సభలు జరిపి గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయడానికి సహకరించమని, సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటించమని కోరారు.ఈ కార్యక్రమానికి ఏఐకెఎంకెఎస్ అఖిల భారత కో కన్వీనర్, రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షులు కామ్రేడ్ ఎస్.ఝాన్సీ, జిల్లా రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) నాయకులు కామ్రేడ్ తాండ్ర అరుణ నాయకత్వం వహించారు.అనంతరం వివిధ సంస్థలతో కలసిశ్రీకాకుళం పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.

**విజయనగరం జిల్లా:** విజయనగరం జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాలలో రైతు కూలీ సంఘం (అం.ప్ర) ఏఐఎఫ్‌టియు(న్యూ) శ్రేణులు జనవరి 8 సమ్మె, బందల విజయవంతానికి కృషి చేశారు. పార్వతీపురంలో 8వ తేదిన సుమారు 100 మంది రైతుకూలీలు, శివజ్యోతి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కలసి ప్రదర్శనగా రైతుకూలీ సంఘం ఆఫీసు నుండి ప్రదర్శనగా వెళ్లి బంద్‌లో పాల్గొన్నారు. కొమరాడలో అన్నీ సంఘాలతో కలసి బంద్ పూర్తిగా జరిపారు. బొబ్బిలిలో 6వ తేదిన గ్రామీణ భారత్ బంద్, సార్వత్రిక సమ్మెల గురించి వివరిస్తూ బొబ్బిలి కళాసీ సంఘం, రైతుకూలీ సంఘం, ఎ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ) సంఘాల తరపున 70 మంది బంద్ ఎందుకు జరుగుతున్నదో వివరిస్తూ ప్రచారం చేసారు. దీనికి ముందు దిబ్బగుడ్డివలస గ్రామంలో బహిరంగసభ జరిపి సమ్మె,బంద్ గురించి వివరించారు. 8వ తేదిన 400 మంది కార్మిక, రైతుకూలీ, విద్యార్థులు పై సంఘాల తరపున ఉరేగింపుగా వెళుతూ బంద్‌లో పాల్గొన్నారు. బొబ్బిలి, పార్వతీపురం, కొమరాడ, మక్కువలలో బంద్ అనంతరం జరిగిన సభలలో వివిధ పార్టీల నాయకులతో పాటు రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ, బొబ్బిలి కళాసీ సంఘం,ఏఐ.ఎఫ్.టి.యూ (న్యూ) నాయకులు ఎం.గోపాలం, పి.డి.ఎస్.ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, రైతుకూలీసంఘం విజయనగరం జిల్లానాయకులు ఊయక ముత్యాలు,బాషా, నరసింగరావు, శ్రీనునాయుడు, వెంకటస్వామి తదితరులు ఉపన్యసించారు. విజయనగరం పట్టణంలో 8వ తేదిన ఏ.ఐ.ఎఫ్.టి.యు నాయకత్వాన ఆటో కార్మికులు, నారాయణ స్టీల్ కార్మికులు, అల్యూమినియం, చేతివృత్తుల కార్మికులు కదలి ఉరేగింపుగా ప్రకాశం పార్క్ నుండి పురవీధులన్ని తిరిగి బంద్‌లో పాల్గొన్నారు. అనతంరం జరిగిన సభలో ఏ.ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు బి.శంకరరావు, రెడ్డి నారాయణరావులు, ఆటో యూనియన్ నాయకులు అప్పలరాజు రెడ్డి, తదితరులు ప్రసంగించారు. జిల్లాలో పూసపాటిరేగ మండలం మైలాన్ కంపెనీలోని కార్మికులు సార్వత్రిక సమ్మె పిలుపు వెనుకవున్న డిమాండ్లపై మూడు షిఫ్టులలో గేటు బయట సభలు జరుపుకొన్నారు. అలాగే విజయనగరం బయో టెక్ పరిశ్రమ కార్మికులు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై 8న గేటుమీటింగు జరుపుకొని నిరసన తెల్పారు. కార్మికులూ, రైతుకూలీసంఘం వేసిన బంద్ పిలుపు కరపత్రాలను సైకిల్

ర్యాలి చేస్తూ వివిధ గ్రామాలలో ప్రచారం చేసారు. వీటిలో ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ గణేష్‌పండా నాయకత్వంలోని యూనియన్ నాయకులు పాల్గొని కార్మిక వర్గంపై ప్రభుత్వ దాడులను కార్మికవర్గం తిప్పికొట్టాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ వామపక్ష పార్టీల, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డిసెంబరు నుండి జరిగిన అనేక సన్నాహక సభలలో భాగం గానూ, ముగింపుగా 8వ తేదీ విశాఖపట్నంలో జరిగిన సభలో కామ్రేడ్ గణేష్ పండా తదితరులు ప్రసంగించారు.

పార్వతీపురం, బొబ్బిలి, మక్కువ, కొమరాడలలో బంద్ పాటించారు.

పార్వతీపురంలో 100 మంది శివజ్యోతి ఆటో యునియన్, రై.కూ.సం. కలసి కొమరాడలో ప్రదర్శన, బంద్‌లో ముఖ్య పాత్ర వహించారు. బొబ్బిలిలో వివిధ సంస్థలతో కలసి బందు చేశారు. బాషా, నరసింగరావు, శ్రీనునాయుడు, వెంకటస్వామి, డి.వర్మ, గోపాలం, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పు గోదావరి జిల్లాలో** రంపచోడవరం, దేవీపట్నం, మండపేటలలో 8వ తేదిన రైతుకూలీసంఘం (ఆం.ప్ర) నాయకులు గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొన్నారు. 8 వ తేదిన రంపచోడవరం, దేవీపట్నంలలో బంద్ జరిగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు రైతాంగ డిమాండ్లను వివరించారు. ఈ కార్యక్రమాలలో రైతుకూలీ సంఘం, ఏజెన్సీ గిరిజనసంఘంల తరఫున జిల్లా నాయకులు కామ్రేడ్స్ చెదల వీరపురెడ్డి, వేట్ల శ్రీరాములు రంపచోడవరంలోనూ, వంజం జోగారావు, పి.వెంకటకృష్ణ తదితరులు దేవీపట్నంలోనూ బంద్ నిర్వహణలో పాల్గొన్నారు. జూనియర్ కాలేజి, హైస్కూళ్ళలో విద్యార్థులు బందు నిర్వహించారు. జనవరి 5,6వ తేదీలలో రంపచోడవరం, దేవీపట్నం సంతలలో బంద్ విజయవంతం చేయమని ప్రచారం జరిగింది.

**పశ్చిమ గోదావరిజిల్లాలో** దొండపూడి, పోలవరం, దేవరపల్లి ప్రాంతంలో రైతుకూలీ సంఘం, ఏజెన్సీ గిరిజనసంఘం, ఏఐఎఫ్‌టియు (న్యూ)ల ఆధ్వర్యంలో బంద్ జయప్రదం అయింది. సుమారు 500 మంది రైతుకూలీలు 8వ తేదిన ఉదయం 7 గంటల నుండి దొండపూడి – పోలవరం – కొయ్యలగూడెం రోడ్డుపై కూర్చొని రాకపోకలు బంద్ చేసారు. దొండపూడి గ్రామ వ్యాపారులు బంద్‌కి పూర్తిగా సహకరించారు. ఒక దశలో పోలీసులు వచ్చి ట్రాఫిక్ కి అంతరాయం కల్గిస్తున్నారని అభ్యంతర పెట్టినా, వారితో వాగ్వాదం చేసి సాయంత్రం వరకూ బంద్ కొనసాగింది. అనంతరం రోడ్డు పైననే జరిగిన బహిరంగసభలో నవ యువ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాషా, గిరిజన సంఘ నాయకులు సవలం రాంబాబు, రైతు నాయకులు మద్దాల నరసింహమూర్తి, నాసరయ్య, రైతుకూలీసంఘం నాయకులు ముప్పిడి రాజారత్నం తదితరులు ప్రసంగించారు. దీనికి ముందు 4వ తేదిన 100 మందితో బంద్‌ను విజయవంతం చేయమని దొండపూడిలో ప్రచార కార్యక్రమం జరిగింది. 8-1-2020న పోలవరంలో150 మందితో ప్రదర్శనగా ప్రారంభమై, మండల కేంద్రమైన పోలవరంలో పూర్తిగా బంద్ జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా, వ్యాపార సంస్థలు పూర్తిగా బందును పాటించారు. బస్సులు తిరగలేదు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కుంజం రామారావు, ఎన్.వై.ఎస్.రాష్ట్ర నాయకులు మిడియం రవిదొర తదితరులు నాయకత్వం వహించారు. పశ్చిమ గోదావరిజిల్లా దేవరపల్లిలో ఏ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ), ఐ.ఎఫ్.టి.యు, ఏ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బంద్ జరిగింది.దీనిలో ఏ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ)కి సంఘ రాష్ట్ర నాయకులు పోలుమాటి పెంటయ్య, గౌరిపట్నం ఏరియా క్వారీ కార్మిక నాయకులు పాకా శ్రీను తదితరులు నాయకత్వం వహించారు.

**కృష్ణాజిల్లా** విజయవాడలో వన్ టౌన్ కెనాల్ రోడ్డులోని రథం సెంటర్ నుంచి వివిధ వామపక్ష పార్టీల ఊరేగింపు ప్రారంభమై టూ టౌన్‌లోని లెనిన్ సెంటర్ వరకూ బంద్, ప్రదర్శన సాగింది. దీనిలో వివిధ పార్టీల నాయకులతో పాటు ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) తరఫున పట్టణ నాయకులు కామ్రేడ్ లక్ష్మణరావు ప్రసంగించారు. దీనికి రెండు రోజుల ముందు బంద్‌ను విజయవంతం చేయమని కోరుతూ వన్ టౌన్, టు టౌన్‌లలో 15 నుంచి 20 మందితో దళ ప్రచారం సాగింది. కంకిపాడులో 8న వామపక్షాలతో కలసి బంద్ విజయవంతం చేయడానికి కృషి జరిగింది.నందిగామ లో 30 మంది రై.కూ.సం. కార్యకర్తలు ఊరేగింపుగా వెళ్లి బంద్‌ను విజయవంతం కావడానికి కృషి చేశారు. నందిగామ, చందర్లపాడు. వత్సవాయి. కంచికచర్ల మండలాల్లో బంద్‌కు ముందు ప్రచారం సాగింది. బందరులో ఏ.ఐ.ఎఫ్ టి.యు (న్యూ) ఆధ్వర్యంలో సి.డబ్ల్యు.సి గోడౌన్‌లోని కార్మికులతో కలసి ముందు గేటు మీటింగ్ జరిపి గోడౌన్‌లో పనులను ఆపి ఉరేగింపుగా జిల్లా బోర్డు ఆఫీసు సెంటర్ వరకూబంద్ విజయవంతం చేసుకొంటూ వచ్చారు. అక్కడ కలసిన ముఠా కార్మికులతో కలసి బంద్ చేస్తూ లక్ష్మీ టాకీసు వరకూ ఊరేగింపు నిర్వహించారు. చల్లపల్లి, నాగాయ లంకలలో జిల్లా నాయకులు కామ్రేడ్స్ ఈపూరి రాంబాబు, తలసిల మనోహర్ ఆధ్వర్యంలో బంద్‌ని జయప్రదం చేయడానికి కృషి జరిగింది.

**గుంటూరు జిల్లా :** గ్రామీణ భారత్ బంద్‌ను విజవంతం చేయడంకోసం సన్నాహక కృషిలో భాగంగా వివిధ రైతు, రైతుకూలీ సంఘాల అధ్వర్యంలో 2-1-2020న గుంటూరు మార్కెట్ యార్డులో రాష్ట్ర సదస్సు జరిగింది. రైతుకూలీ సంఘం నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డాక్టర్ కొల్లా రాజమోహన్, ఎన్.వేణుగోపాలరావు, ఎస్.ఝాన్సీ తదితరులు ప్రసంగించారు. ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) తరఫున గుంటూరు మిర్చి యార్డ్‌లో వివిధ గ్రూపు మీటింగులు జరిగాయి.8 వ తేదిన వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 700 మందికి పైగా పాల్గొన్న ప్రదర్శన గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి లాడ్జి సెంటర్ వరకూ సాగింది. ముగింపులో జరిగిన సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ డి.వి.ఎన్.స్వామి మాట్లాడారు. పిడుగురాళ్ళలో బంద్ సందర్భంగా రైతుకూలీ సంఘం, ఏఐఎఫ్‌టియు(న్యూ) కార్యకర్తలు 5,6 తేదిలలో ప్రచారం సాగించారు. 8వ తేదిన జరిగిన అన్ని కార్మిక సంఘాలతో కలసి ఉదయం 4.30 నుంచి బస్సు డిపో వద్ద బైఠాయించి మధ్యాహ్నం వరకూ బస్సులను

తిరుగకుండా ఆపివేశారు. గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి బంద్ విజయవంతానికి కృషి చేశారు. రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు, వివిధ కార్మిక సంఘ నాయకులు నాయకత్వం వహించారు. అదే విధంగా కారంపూడి,రెంటచింతలలో బంద్‌లో రైతుకూలీ, కార్మిక సంఘాలు చురుకైన పాత్ర వహించారు. రెంటచింతలలో 200 మంది బంద్‌ను విజయవంతం చేయమని కోరుతూ ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమమాలలో కామ్రేడ్స్ పద్మ, వెంకటరత్నంలు మాట్లాడారు. రేపల్లె, మంగళగిరిలలో కూడా రైతుకూలీ సంఘం, ఏ.ఐ.ఎఫ్.టి.యు నాయకత్వంలో బంద్ గురించిన ప్రచారం జరిగింది. 8న బంద్ విజయవంతం అయ్యేందుకు కృషి జరిగింది.

**ప్రకాశంజిల్లా :** జనవరి 8న ఒంగోలు, వేటపాలెం, చీరాల, సింగరాయకొండ, కొండేపి, టంగుటూరు, కొత్తపట్నంలలో బంద్‌లో రైతుకూలీ సంఘం (అం.ప్ర), ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ)లు క్రియాశీలంగా పాల్గొన్నాయి. సన్నాహక కృషిలో భాగంగా 4 పార్టీల ఆధ్వర్యలో ఒంగోలు, కొత్తపట్నంలలో సదస్సులు జరిగాయి. వేటపాలెం, చీరాలలలో ఏ.ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌ను విజయవంతం చేయాలని ఈ ప్రాంతాలన్నిటా విస్తృతంగా కరపత్రాలు పంపకం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం(అం.ప్ర) రాష్ట్ర కోశాధికారి లలితకుమారి, ఏ.ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సాయిలు నాయకత్వం వహించారు.

**నెల్లూరు జిల్లా :** జనవరి 8న నెల్లూరు పట్టణంలో ఏ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ) ఆధ్వర్యంలో 100 మంది, ఇతర వివిధ కార్మిక ప్రజా సంఘాలతో కలసి గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్రధాన రహదారులగుండా వెళుతూ వివిధ కార్యాలయాలను బందు జరిపేలా వివరిస్తూ అంబేద్కర్ బొమ్మ వరకూ ప్రదర్శన సాగించారు. ఏ.ఐ.ఎఫ్.టి.యు(న్యూ) కార్యకర్తల చొరవతో కలక్టర్ కార్యాలయంలోని వివిధ ఆఫీసులను బంద్‌లో పాల్గొనేలా చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, వివిధ పార్టీల నాయకులు ప్రసంగించారు. రాపూరులో 8వ తేదిన రైతుకూలీ సంఘం, సి.ఐ.టి.యు, అంగన్‌వాడి వర్కర్స్ యునియన్‌లు ఉమ్మడిగా ప్రదర్శన సాగించారు. రాపురులో బందు పాటించారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్స్ జి.సునీత, సుబ్బారాయుడు ప్రసంగించారు. దీనికి ముందు 6వ తేదిన రాపూరు పట్టణం, రాపూరు, సైదాపురం మండలాలలోని వివిధ గ్రామాలలో బృందాలుగా ఏర్పడి ప్రచారం సాగించారు. వెంకటగిరిలో 8వ తేదిన వివిధ ఇతర సంస్థలతో కలసి బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. బంద్‌లో పెద్ద ఎత్తున విద్యార్థులుపాల్గొని బంద్ విజయవంతం చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రైతుకూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వి.వి.రమణయ్య, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు సి. హెచ్ చినఓబయ్య తదితరులు మాట్లాడారు. 8వ తేదీ గ్రామీణ భారత్‌బంద్ ఎందుకోసమో వివరిస్తూ వేంకటగిరి, డక్కిలి మండలాల్లోని వివిధ గ్రామాలలో మైకుల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారం సాగించారు. కావలిలో వివిధ సంస్థలతో కలసి కావలి బస్సు డిపోవద్ద ఉదయం 6 గంటల నుండి బస్సులను రాకుండా నిలిపి వేసారు. అనంతరం ఊరిలో వివిధ ప్రాంతాలకు తిరుగుతూ బంద్‌ను విజయవంతం చేసారు. దుకాణాలు, బ్యాంకులు, విద్యాసంస్థలు బంద్‌ను పాటించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో సి.పి.ఐ ఎం.ఎల్ నాయకులు ఎల్.లక్ష్మీరెడ్డి, తదితరులు మాట్లాడారు. ముస్లిం ప్రజానీకం పెద్దఎత్తున బంద్ విజయవంతం కావడానికి కృషి చేసారు. ఈ బంద్‌ను విజయవంతం చేయమని కోరుతూ కొండాపురం, కలిగిరి, ఏ.ఎస్.పేట మండలాల్లోని వివిధ గ్రామాలలో, కావలి పట్టణంలో విస్తృతంగా ప్రచారం సాగించారు.

**అనంతపురం:** అనంతపురం పట్టణంలోని అన్ని కాలనీలలో, పరిశ్రమలలో జనవరి 8 సార్వత్రిక సమ్మె గురించి ప్రచారం జరిగింది. 8 వ తేదీన 100 మందితో ఎన్.జి.వోహోం నుండి ఊరేగింపుగా బయలుదేరి బంద్ జరిపించాలని వివరిస్తూ టవర్ క్లాక్ మీదుగా లలితకళాపరిషత్ నుండి ఎన్.జి.వో హెూం వరకూ తిరిగి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ సి.పెద్దన్న, ఆటో యునియన్ నాయకులు బాషా తదితరులు నాయకత్వం వహించారు. కనేకల్‌లో రైతుకూలీ సంఘం(ఆం.ప్ర)ఆధ్వర్యంలో జరిగిన గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొన్నారు. దీనికి రైతుకూలీ సంఘం జిల్లా అధక్షులు కామ్రేడ్ పి.చంద్రశేఖర్, ఓబులేసు, హమాలీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పామిడి, ఆత్మకూరు, రాయదుర్గం ప్రాంతాలలో జరిగిన బంద్ కార్యక్రమంలో లింగన్న, ఓబన్న, కొత్తపల్లి పెద్దకొండన్న, పార్వతి తదితరులు, చేనేత కార్మిక సంఘ నాయకులు కామ్రేడ్ మూర్తి తదితరులు, వివిధ వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెలంగాణాలో వరంగల్ రూరల్ జిల్లా**లోని వరంగల్, నర్సంపేట దుగ్గొండి, నల్లబెల్లి, చంద్రరావుపేట, నెక్కొండ, ఖానాపూరం, మొహబుబాబాద్ జిల్లాలో పాకాల కొత్తగూడ తదితర ప్రాంతాలలో బంద్ విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్స్ మోదెం మల్లేశ్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ తదితరుల నాయకత్వాన సార్వత్రిక సమ్మె, బంద్ విజయవంతమయ్యాయి.

**కరీంనగర్**లో 8వ తేదీన ఆర్ట్స్ కాలేజి నుండి కలెక్టర్ కార్యాలయం వరకూ జరిగిన భారీ ప్రదర్శనలో కార్మిక, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీనిలో ఎన్‌వైఎస్ నాయకులు బామండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

೦೦೦